సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

మన చౌరాస్తా
The Complete News way

సంపుటి : 02 | సంచిక : 128 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శుక్రవారం | 12.09.2025



## మానస దేవి సన్నిధిలో..

- అమ్మవారిని దర్శించుకున్న హీరో శ్రీకాంత్

4 లో



# కుండపోత

- పలు జిల్లాల్లో భారీ వర్షం
- రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో 17 సెం.మీ.
- తడిసి ముద్దయిన భాగ్యనగరం
- జనగామలో దంచికొట్టిన వాన



**జనగామ, మన చౌరాస్తా :**

తెలంగాణలో పలు జిల్లాల్లో గురువారం భారీ వర్షం కురిసింది. గంటల్లోనే కుండపోతగా కురిసిన వానకు పలు జిల్లాలు అతలాకుతలమయ్యాయి. మెదక్, రంగారెడ్డి, యాదాద్రి జిల్లాలో మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు భారీ వర్షం కురిసింది. భాగ్యనగరంలోని హయత్ నగర్ చుట్టు పక్కల ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లు చెరువులను తలపించాయి. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అధికారులు, సిబ్బంది సైతం అనుక్షణం అలెర్ట్‌గా ఉండాలని సీఎం ఆదేశించారు.

### జనగామలో భారీ వర్షం

జనగామ జిల్లాలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండలతో వాతావరణం ఉక్కపోతతో ఉన్న జనం.. సాయంత్రం ఒక్కసారిగా కురిసిన కుండపోతకు ఉపశమనం పొందారు. భారీ వర్షంతో జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డుతో పాటు కుర్మవాడ, సంజీవ్ నగర్ చమన్, బాలాజీ నగర్ తదితర ప్రాంతాలు జలమయం అయ్యాయి. జిల్లాలోని బచ్చన్నపేట మండలంలో అత్యధికంగా 113.8 మిల్లీమీటర్లు, జనగామలో 94 మి.మీ, రఘునాథపల్లిలో 82.8, లింగాలఘణపురంలో 71.8, స్టేషన్ఘన్పూర్లో 69.3, తరిగొప్పు లలో 48, జఫర్ గఢ్ 34, పాలకుర్తిలో 26, నర్మె టలో 9.5, దేవరుప్పులలో 9.3, కొడకండ్లలో 5.5 మి.మీ వర్షం కురిసినట్టు అధికారులు వెల్లడించారు.



మరిన్ని ఫొటోలు 2వ పేజీలో..



## రాష్ట్ర అభివృద్ధే లక్ష్యం

- మంత్రి పొన్నం ప్రభాకర్

రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన వెంకేపల్లి, సైదాపూర్ మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను గురువారం ఆయన ప్రారంభించారు.

2



## మెనూ పాటించాలి

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా

పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. గురువారం జనగామ మండలం చౌడారంలోని మోడల్ స్కూల్, కేజీబీవీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.

3






















# హుస్నాబాద్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం

- రూ.2.95 కోట్ల పనులు ప్రారంభం

**సైదాపూర్, మన చౌరాస్తా :** కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన వెంకేపల్లి, సైదాపూర్ మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ప్రారంభించారు. ఆకునూరు గ్రామంలో కేజీబీవీ పాఠశాలలో రూ.90 లక్షల వ్యయంతో డార్మెంటరీ హాల్, భవన మరమ్మత్తులు, మురికి కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ₹5 లక్షలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించి, మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్‌ను పంపిణీ చేశారు. వేంకటేశ్వర్లపల్లిలో ₹5 లక్షల వ్యయంతో నిర్మించిన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించగా, బూడిదపల్లిలో ₹5 లక్షలతో ఓపెన్ జిమ్, ₹12 లక్షలతో నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అక్కడ కూడా మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్‌ను అందించారు. ఎక్లాస్ పూర్ గ్రామంలో ₹20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి, మహిళా సంఘాలకు స్టీల్ సామాగ్రిని అందించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ సహా పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామాల్లో రోడ్లు, నాళాలు, అంగన్వాడీ భవనాలు, గ్రామ పంచాయతీ భవనాలు వంటి అభివృద్ధి పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం స్టీల్ బ్యాంక్ పంపిణీ చేస్తున్నామన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి స్టీల్ వస్తువులను ఉపయోగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీలు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. యూరియా సరఫరా విషయమై కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేశామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు.



# స్కానింగ్ సెంటర్లలో తనిఖీలు

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆదేశాల మేరకు జనగామ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా పోలీసు శాఖ సంయుక్తంగా 3 టీంలు గా ఏర్పడి జిల్లాలోని స్కానింగ్ సెంటర్లలో గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సెంటర్ల నిర్వాహకులు చట్ట ప్రకారం అన్ని అంగీకార పత్రాలు ఉన్నాయా, అర్హత కలిగిన సిబ్బంది పనిచేస్తున్నారా లేదా పరిశీలించారు. లోపాలను ఉన్న స్కానింగ్ సెంటర్ల యాజమాన్యాలకు నోటీసులు అందజేశారు. ఈ తనిఖీల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.కె.మల్లిఖార్జున్ రావు, డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్, ప్రోగ్రాం అధికారులు డా.అశోక్ కుమార్, డా.కమల్ హసన్, సీఐ పి.దామోదర్ రెడ్డి, ఎస్సైలు బి.రాజేష్, చెన్నకేశవులు, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల పరిసరాలు నీట్ ఉండాలి

- మెనూ ప్రకారం భోజనం ఇవ్వాలి
- విద్యార్థులు శ్రద్ధగా చదవాలి
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





**జనగామ, మన చౌరాస్తా :** పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జనగామ మండలం చౌడారంలోని మాడల్ స్కూల్, కేజీవీబీని గురువారం కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా పాఠశాలల పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు పిచ్చి మొక్కలను తొలగించాలని, శానిటేషన్ నిర్వహించాలన్నారు. విద్యార్థులు కూడా వారి రూమ్ లను నీట్ గా పెట్టుకోవాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థుల దగ్గరికి వెళ్లి ఆహారం ఎలా ఉంది, మెనూ ప్రకారం ఉంటుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తోందని, విద్యార్థులు మంచిగా తింటేనే ఆరోగ్యం గా ఉంటారన్నారు. అనంతరం 9,10 వ విద్యార్థులతో మాట్లాడుతు.... ఉదయం ఎన్ని గంటలకు నిద్ర లేస్తున్నారు. లేచాక మీరు ఏఏ పనులకి ఎంత సమయం కేటాయిస్తున్నారని ఒక్కో విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు. 10 వ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు రావాలి అంటే ఇప్పటి నుండే ఒక ప్రణాళిక పెట్టుకోవాలన్నారు. కష్టంగా ఉన్న సబ్జెక్ట్ ల పైన ఎక్కువ ఫోకస్ పెట్టడం, రివిజన్ చేయడం లాంటివి ఇప్పటి నుంచే అలవాటు చేసుకోవాలన్నారు. 10 వ తరగతి లో మంచి మార్కులను స్కోర్ చేసి పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమం ల్లో ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### భూభారతి దరఖాస్తులను

## పరిష్కరించాలి



**జనగామ, మన చౌరాస్తా :** కలెక్టర్ కార్యాలయంలో భూ భారతి, సాదా బైనామ, జాతీయ కుటుంబ లబ్ది పథకం, సీఎం ప్రజావాణి దరఖాస్తులపై అదనపు కలెక్టర్ బెన్షా లోమ్, ఆర్డీఓ లు గోపిరామ్, వెంకన్నతో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా సమీక్షించారు. భూ భారతి దరఖాస్తు లను పరిష్కరించడంలో తహసీల్దార్లు సందేహాలను నివృత్తి పరుస్తూ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలన్నారు. సర్వేయర్లు, గ్రామపంచాయతీ అధికారుల సేవలను వినియోగించుకొని సత్వరమే పరిష్కరించాలన్నారు. శిక్షణ పొందిన సర్వేయర్ల ను క్షేత్ర స్థాయి పర్యవేక్షణ కు తీసుకెళ్లాలని, కార్యాలయాలలో దరఖాస్తుల పరిశీలనలకు ఉపయోగించాలన్నారు. సీఎం ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, జాతీయ కుటుంబ లబ్ధిదారుల పథకం అమలుకు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. యూరియా పంపిణీ సక్రమంగా జరిగే విధంగా విస్తృతంగా తనిఖీలు చేయాలని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. యూరియా స్టాకు, గోడౌన్ లో నిల్వ, విక్రయించిన వివరాలు, కొనుగోలు చేసిన రైతుల వివరాలు రిజిస్టర్ లో నమోదు చేశారా లేదా అన్నది సమగ్రంగా పరిశీలించాలన్నారు. సమీక్ష సమావేశం లో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు గోపిరామ్, డీఎస్ వెంకన్న, కలక్టరేట్ ఏఓ శ్రీకాంత్, తహసీల్దార్లు, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## కొమురవెల్లి నిర్మాణ పనులపై సమగ్ర నివేదిక

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమురవెల్లి దేవాలయంలో రూ.17.43 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టుచున్న 100 గదుల నిర్మాణం పని ప్లాను ఎస్టిమేట్ అప్రూవల్ నిమిత్తం కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖకు పంపారు. అనుమతులు వచ్చిన తర్వాత టెండర్ ప్రక్రియ చేపట్టి డిసెంబర్ నాటికి నిర్మాణం పనులు చేపట్టనున్నారు. శ్రీమేడలమ్మ, కేతలమ్మవార్లకు స్వర్ణ కిరీటాల కోసం దేవాలయం నందు గల మిశ్రమా బంగారం ప్రభుత్వ మెంట్ బొంబాయిలో దేవాదాయశాఖ బంగారు వెండి తనిఖీ అధికారి వారి ద్వారా మోల్డింగ్ చేయించుట అనుమతి కోసం దేవదాయ శాఖకు ప్రతిపాదనలు పంపారు. సుతిమానుగుండు వద్ద నిర్మాణం చేయుచున్న డమరుకం త్రిశూలం నిర్మాణం, క్యూ కాంప్లెక్స్ నిర్మాణం, 50 గదుల ధర్మశాల నిర్మాణం కోసం కూడా ప్రతిపాదనలు పంపారు. దేవాలయమందు చేపట్టిన నిర్మాణం పనులపై కాంట్రాక్టర్ తో సమీక్ష సమావేశం నిర్వహించి పనులు పూర్తి చేయుటకు ఆదేశాలు జారీ చేశారు.

## తుది దశకు బతుకమ్మ కుంట పనులు

- పార్క్ అందంగా ఉండాలి
- అందమైన పూల మొక్కలు నాటాలి
- చెత్త చెదారం తొలగించి పరిశుభ్రంగా ఉంచాలి
- అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణంలోని బతుకమ్మ కుంట అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నాయని, పార్క్ అందంగా తీర్చి దిద్ధాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. గురువారం బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బతుకమ్మ కుంటలో అందమైన రంగుల తో ఏర్పాటు చేసిన గ్రిల్స్ ను, సందర్శకులకు ఏర్పాటు చేసిన బెంచ్ లను సెక్షన్ల వారీగా జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో వాకింగ్ ట్రాక్ పనులు పరిశీలించారు. వాచ్ టవర్స్, ఐ లవ్ జనగామ బ్యూటీఫికేషన్ పనులను పరిశీలించారు. చిల్డ్రన్ పార్క్ ను సందర్శిస్తూ పనులను వేగవంతం గా పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్ రావు తదితరులు ఉన్నారు.






## ‘భోజన’ కార్మికులు చీరల పంపిణీ

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** భీమదేవరపల్లి మండలంలోని పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు, స్కావెంజర్లకు చీరలు పంపిణీ చేశారు. హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ గురువారం రోజున మండలంలోని 6 ఉన్నత పాఠశాలలు, 17 ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న మొత్తం 65 మంది కార్మికులకు చీరలను అందించింది. ట్రస్టు నిర్వాహకుడు గంగిశెట్టి జగదీశ్వర్ ఆయా పాఠశాలలకు వెళ్లి, ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా చీరలను అందజేశారు. కార్యక్రమానికి మండల విద్యాధికారియం. సునీత రాణి హాజరై మాట్లాడుతూ, మధ్యాహ్న భోజన కార్మికులు ఎంతో కష్టపడి, విద్యార్థుల కోసం శ్రద్ధగా పనిచేస్తున్నారని, వారిని ప్రోత్సహించే ఈ కార్యక్రమాన్ని ఆమె అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్. భాస్కర్ రెడ్డి, వి. వసంతారావు, బి. శంకర్, ఈ. సురేందర్, వి. ప్రియదర్శిని, పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులకు సన్మానం

**నర్మెట, మన చౌరాస్తా :** హన్మంతాపూర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుక కార్యక్రమాన్ని హెచ్ఎం దూడలు రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. వారిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని వారి సేవలను కొనియాడుతూ ఉపాధ్యాయులను అంగన్వాడి టీచర్లను, ఆయాలను విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.విద్యావతి , గుర్రాల కరుణాకర్, అంగన్వాడి సూపర్‌వైజర్ సునీత టీచర్లు మమత, సంధ్య ఆయాలు అనిత, స్వప్న, అయిలమ్మ గ్రామస్తులు ఇట్టబోయిన రాజు, రాయరపు నాగరాజు, యాట క్రాంతి, సాయి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## వాగులో చిక్కుకున్న వ్యక్తి

### రక్షించిన ఎల్కతుర్తి పోలీసులు

**ఎల్కతుర్తి, మన చౌరాస్తా :** ఎల్కతుర్తి మండలం గోపాలపురం గ్రామానికి చెందిన రామయ్య జీలగుల గ్రామ సమీపంలోని వాగులో చిక్కుకున్నట్లు శుక్రవారం తెల్లవారుజామున 3.30 గంటలకు డయల్ 100 కు సమాచారం అందింది. వెంటనే స్పందించిన ఎల్కతుర్తి ఎస్.ఐ ప్రవీణ్ తన సిబ్బందితో అక్కడికి చేరుకొని తాళ్లను ఉపయోగించి వాగులో చిక్కుకున్న రామయ్యను ప్రాణాపాయం నుండి రక్షించారు. ఈ ఘటనపై ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ పులి రమేష్ స్పందిస్తూ, ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, తక్షణ చర్యలు చేపట్టడం పోలీసుల కర్తవ్యమని తెలిపారు.




మన చౌరాస్తా
The Complete News way
12.09.2025 శుక్రవారం
Mana Chourasta



# పీవీ విజ్ఞాన పనులు పూర్తి చేయాలి



భీమదేవరపల్లి, మన చౌరాస్తా : ఈ ప్రాంతానికి పేరు ప్రతిష్ఠలు పెంచేలా రూపొందుతున్న పీవీ విజ్ఞాన కేంద్ర నిర్మాణాన్ని వేగంగా పూర్తిచేసి, త్వరలో ప్రజల సందర్శనకు సిద్ధం చేయాలని కలెక్టర్ స్నేహ శబరిష్ పర్యాటకశాఖ అధికారులను స్పష్టంగా ఆదేశించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గారి సేవలను ప్రజల్లో విస్తృతంగా పరిచయం చేయడమే లక్ష్యంగా చేపడుతున్న ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సంపూర్ణ సహకారం అందిస్తుందని ఆమె హామీ ఇచ్చారు. మిగిలిన పనులకు అవసరమైన నిధులను మంజూరు చేస్తామని, పనుల పురోగతిని దగ్గరుండి పరిశీలిస్తామని పేర్కొన్నారు. నిర్మాణ ప్రాంగణంలో పర్యటించిన కలెక్టర్, ఏర్పాటు చేస్తున్న పీవీ ఫోటో గ్యాలరీను సందర్శించి, అక్కడ అందించబోయే విద్యా, చరిత్ర సంబంధిత ప్రదర్శనల రూపకల్పనపై అధికారులతో చర్చించారు. విద్యార్థులు, పరిశోధకులు, సందర్శకులు పీవీ గారి జీవితం, దేశానికి ఆయన చేసిన సేవలను సవివరంగా తెలుసుకునేందుకు ఇది ఒక శాశ్వత కేంద్రంగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. తదుపరి ముల్కనూర్ గ్రామానికి వెళ్లిన ఆమె, జాతీయ రహదారి నిర్మాణ పనులను సమీక్షించారు. వర్షాకాలానికి ముందు పూర్తిచేయాలని, ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా సురక్షితంగా రహదారి పనులు జరగాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా సెంట్రల్ లైటింగ్‌ను త్వరితంగా అమలు చేసి, రాత్రిపూట ప్రయాణించే వారికి భద్రత కల్పించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ వ్యవస్థను బలపరచాలని, రహదారి మధ్య డివైడర్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎమ్మార్వో రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఏపీవో కుమారస్వామి, ఎంపీఓ నాగరాజు తదితర అధికారులు పాల్గొన్నారు. స్థానిక ప్రజల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని, పనుల పురోగతిపై ప్రతి వారం సమీక్ష సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

# భూమిని ఇప్పించాలని నిరాహార దీక్ష




**ఎల్కతుర్తి, మన చౌరాస్తా :** తమ భూమిని సొంత అన్న ఆక్రమించాడని, వెంటనే తిరిగి ఇప్పించాలని కోరుతూ ఎల్కతుర్తి మండలం బావుపేటకు చెందిన బాధితులు గురువారం పురుగుల మందు డబ్బాలతో నిరాహార దీక్షకు దిగారు. గ్రామానికి చెందిన బత్తిని శరభయ్యకు ఆరుగురు కుమారులు ఉన్నారు. గ్రామంలోని సర్వే నంబర్ 548/3లో శరభయ్య పేరిట ఎకరం భూమి ఉంది. కుటుంబంలో పెద్దల సమక్షంలో 2005లో అన్నదమ్ములు భూమిని పంచుకొని హద్దులు ఏర్పాటు చేశారు. తరువాత నలుగురు కుమారుల కూతుళ్లు గీత, స్రవంతి, దీపిక, వందనలకు పసుపు కుంకుమ కింద ఆ భూమిని రాసిచ్చారు. కానీ, రెండో కుమారుడు వెంకటేశ్వర్లు రాజకీయ పలుకుబడిని ఉపయోగించి ఒక్కడే భూమిపై పట్టా చేసుకుని ఆక్రమణకు పాల్పడ్డాడని బాధితులు ఆరోపించారు. భూ హద్దులను చెరిపేసి, చదును చేస్తుండగా అడ్డుకోవడానికి ప్రయత్నించగా, తమపై పోలీసులకు ఫిర్యాదు చేశాడని వారు వాపోయారు. ఆక్రమణ కారణంగా తాము తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని, కుటుంబ సభ్యుల మధ్య వివాదం పెరిగి సామాజికంగా అవమానంగా మారిందని చెప్పారు. న్యాయం చేయాలని, భూమిని తిరిగి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, పోలీసులను, ప్రజాప్రతినిధులను వేడుకున్నారు. తాము శాంతియుతంగా నిరాహార దీక్ష చేపట్టామని, తమకు న్యాయం చేయకపోతే తీవ్ర నిర్ణయాలకు వెళ్ళాల్సి వస్తుందని హెచ్చరించారు. విషయంపై ఎల్కతుర్తి ఎస్సై ప్రవీణ్ కుమార్‌ను సంప్రదించగా, గతంలోనే ఈ విషయంలో ఫిర్యాదులు అందాయని, ప్రస్తుతం కేసు కోర్టులో ఉన్నందున అక్కడే తేల్చుకోవాలని తెలిపారు. పోలీసుల పరంగా శాంతిని కాపాడే చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

# మానస దేవి సన్నిధిలో హీరో శ్రీకాంత్

**గన్నేరువరం, మన చౌరాస్తా :** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలంలోని కాశింపేట గ్రామంలో వెలసిన స్వయంభూ మానస దేవి మహా క్షేత్రం భక్తులకు విశేషమైన ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచింది. భారతదేశంలో రెండవ స్వయంభూ దేవాలయంగా ప్రసిద్ధి చెందిన ఈ ఆలయం, మొదటిది హరిద్వార్‌లో ఉండగా, రెండవది కాశింపేటలో కొలువై ఉండటం విశేషంగా చెప్పుకుంటారు. మానసా దేవి మహిమాన్విత ఆలయాన్ని ప్రముఖ సినీ హీరో శ్రీకాంత్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభ స్వాగతం కలిపి ఘనంగా సన్మానించారు. ఇక్కడ మనసారా కోరిన కోరికలు నెరవేరతాయనే నమ్మకం ప్రజల్లో ఉంది. పూర్వం ఇదే ప్రాంగణంలో వీరభద్ర స్వామి ఆలయం ఉండేదని, విగ్రహం కాస్త ఒరిగిన స్థితిలో ఉండటంతో గ్రామస్తులు దాన్ని మళ్లీ ప్రతిష్ఠించేందుకు ప్రయత్నించగా, విగ్రహాన్ని తరలించే సమయంలో మానస దేవి స్వయంగా ప్రత్యక్షమైనట్లు గ్రామ ప్రజలు చెబుతున్నారు. అలాగే ఈ క్షేత్రంలో అమ్మవారితో పాటు 108 నాగ విగ్రహాలు, నాగేంద్ర స్వామి విగ్రహాలు ఉండటం విశేషం.







# తేజస్వి స్కూల్‌ను మూసివేయాలి

## విద్యార్థి సంఘాల ధర్నా

**హనుమకొండ, మన చౌరాస్తా :** హన్మకొండ జిల్లా నయీమ్ నగర్లోని తేజస్వి హై స్కూల్లో జయంత్ వర్ధన్ అనే విద్యార్థి మృతికి స్కూల్ చైర్మన్ జెన్నారెడ్డి కారణమని, వెంటనే ఆయనను అరెస్ట్ చేసి స్కూల్ అనుమతిని రద్దు చేయాలని స్కూల్ ముందు పలు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన విద్యార్థి సంఘం కేయూ ఇంచార్జి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్ మాట్లాడుతూ ప్రభుత్వా నియమ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలను నిర్వహిస్తూ అదనపు తరగతుల పేరుతో విద్యార్థులను మానసికంగా వేధిస్తూ వారిని ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. జయంతి వర్ధన్ అనే విద్యార్థి పాఠశాల యజమాన్యం మానసింగా వేధింపులతోనే కృంగిపోయి చనిపోయారని ఆరోపించారు. పాఠశాల చైర్మన్ జన్నారెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకొవాలని అన్నారు.



# సీతాఫలాల వేలం దక్కించుకున్న పొన్నం

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** సీతాఫలాల వేలం వేయగా రూ.3,31,000 ఆదాయం వచ్చినట్ల జనగామ జిల్లా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కొండల్ రెడ్డి తెలిపారు. మాన్సాన్ పల్లి గ్రామపంచాయతీలో అటవి శాఖ అధికారుల ఆధ్వర్యంలో గత ఏడాది వేలం పాటలో రూ. 1,72,000 లభించింది. ఈ ఏడాది గురువారం గ్రామపంచాయతీలో జరిగిన వేలం పాటలో రూ.3,31,000 ఆదాయం లభించింది. ఈ వేలం పాటను హక్కు దారుడుగా పొన్నం కృష్ణ కాంత్ దక్కించుకుంన్నారు. ఏడాది సీతాఫలాలు తెంపుకుని హక్కును ఫారెస్ట్ అధికారులు వారికి కల్పించారు. కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది ఎఫ్ఎస్ఓ రమేష్, ఎఫ్‌బీఓ ధర్మరాజ్ , డీఆర్ ఓ ఇజాజ్ , ఎఫ్‌బీ రమేష్ నాయక్ , మాజీ సర్పంచ్ పంజాల తార శ్రీధర్ గౌడ్, కారోబార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.